RNI NO : APTEL/2022/82921

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు


సెల్ : 76740 77551

బుధవారం 27 మే 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 277 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## జూన్ 1 నుంచి 'ధరల బాదుడు'

- రాబోయే భారీ ఆర్థిక తుపానుకు సంకేతమా?
- అమెరికా--ఇరాన్ యుద్ధం, హర్మూజ్ జలసంధి సంక్షోభం కారణంగా. భారతదేశంలో ఇంధన ధరలను పెంచారు
- ఇటు.. సోమవారం మే 25న పెట్రోల్ పై లీటర్‌కు రూ. 2.61 డీజిల్‌పై 2.71 చొప్పున పెరిగింది
- ఆర్థిక వ్యవస్థలో రవాణా రంగానిది ముఖ్యపాత్ర




## దేశంలోకి చొరబాట్లు.. అక్రమ వలసదారులపై ఉన్నతస్థాయి కమిటీ

- అసహజ జనాభా మార్పులను నియంత్రించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోంది.
- గతంలో ప్రధాని మోదీ ప్రకటన ఆధారంగా రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో దీనిని ఏర్పాటు చేశాం
- జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమత్వానికి, జాతీయ భద్రతకు, సామాజిక సమతుల్యతకు, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు ఒక పెద్ద సవాలుగా మారింది




హైదరాబాద్

అక్రమ వలసలు, ఇతర కారణాల వల్ల దేశంలో చోటుచేసుకుంటున్న అసహజ జనాభా మార్పులను నియంత్రించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోంది. దీనిపై దర్యాప్తు జరిపేందుకు ఓ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. గతంలో ప్రధాని మోదీ ప్రకటన ఆధారంగా రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో దీనిని ఏర్పాటు చేశామన్నారు. జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమ త్వానికి, జాతీయ భద్రతకు, సామాజిక సమతుల్యతకు, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు ఒక పెద్ద సవాలుగా మారిందని పేర్కొన్నారు. కమిటీకి రిటైర్డ్ జడ్జి జస్టిస్ ప్రకాష్ ప్రభాకర్ నావోలేకర్ అధ్యక్షత వహిస్తారని.. మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారని అమిత్‌షా తెలిపారు.




## రూ.వెయ్యి కోట్ల స్కామ్.. ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారు

- "పెద్దషాపూర్‌లో 170 ఎకరాలు ప్రభుత్వ భూమి అని ఆర్డీవో స్పష్టంగా హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు
- దానికి భిన్నంగా పట్టా భూమిగా పేర్కొంటూ రాత్రికి రాత్రే భూభారతిలో ప్రైవేటు భూమిగా చేర్చారు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

# ఉక్కిరిబిక్కిరి


- కాల్చేసే ఎండ, వడగాలులు
- రాష్ట్రమంతటా రెడ్, ఆరెంజ్ అలర్ట్
- ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలపై భానుడి ప్రతాపం
- ఉష్ణోగ్రతలు, వడగాలులతో జనం ఉక్కిరిబిక్కిరి
- పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ
- అతి తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం



హైదరాబాద్

వేసవి రాకతో సూర్యుడు మండుటెండలతో తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఒకవైపు తీవ్రమైన ఎండలు, మరోవైపు వడగాలుల మధ్య నలిగిపోతూ ప్రజలు ప్రతిరోజూ బాధపడుతున్నారు. బయటకు వెళ్లటానికి కూడా భయపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సైతం ఈ వేడిని తట్టుకోలేక ఇబ్బంది పడుతుంటే, పట్టణవాసుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. తెలంగాణపై ప్రచండ భానుడు ఉగ్రరూపం ప్రదర్శిస్తున్నాడు. ఒక వైపు తీవ్రమైన ఎండ మరోవైపు అతి తీవ్రమైన వడగాల్పులు, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలపై ఎండల తీవ్రత అధికంగా ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం - మిగతా3లో

## రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం



- సింధు జలాలు పూర్తిగా వినియోగంలోకి!
- హిమాచల్ ప్రదేశ్‌లోని చినాబ్
- బియాస్ లింక్ టన్నెల్ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం

## భారత్, అమెరికా మధ్య ల్యాండ్‌మార్క్ డీల్

- కీలక ఖనిజాలు, అరుదైన లోహాల సరఫరాపై ఒప్పందం ఖరారు
- వ్యూహాత్మక ఖనిజాలు, రేర్ ఎర్త్ సప్లై చైన్ల రక్షణ కోసం ద్వైపాక్షిక ఒప్పందం చేసుకున్న భారత్, అమెరికా



## కీలక ఖనిజాల సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి 20 బిలియన్ డాలర్లు సమీకరణ

- దిల్లీలో క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం
- కీలక నిర్ణయం తీసుకున్న క్వాడ్ సభ్యదేశాలు
- రేర్ మినరల్స్ సరఫరా గొలుసులను బలోపేతం చేయడం కోసం 20 బిలియన్ డాలర్లు సమీకరించేందుకు నిర్ణయం



## తెలంగాణ ప్రభుత్వం కొత్త పథకం



- 10 రోజుల్లోనే అకౌంట్లోకి రూ.5 లక్షలు.. రేషన్ కార్డు ఉంటే చాలు..
- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది
- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని వర్తింపచేయనుంది
- ఈ పథకం ద్వారా రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతీ కుటుంబానికి బీమా కల్పించనున్నారు
- త్వరలో విధివిధానాలు ఖరారు కానున్నాయి.

హైదరాబాద్

తెలంగాణ ప్రజలకు రేవంత్ సర్కార్ శుభవార్త అందించింది. ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని జూన్ 2వ తేదీ నుంచి ప్రారంభించేందుకు సిద్ధమైంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ కొత్త పథకాన్ని ప్రారంభించనున్నారు. అయితే ఇవాళ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీ భేటీ కానుంది. అభివృద్ధి, సంక్షేమంపై మంత్రులు సమీక్షించనున్నారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు, విధివిధానాలపై చర్చించనున్నారు. ఇప్పటికే విధివిధానాలు దాదాపుగా ఖరారు అయ్యాయి. పథకం ఎవరికి వర్తింపచేయాలి.. అర్హతలు ఏంటి? ఎలా అమలు చేయాలి అనేదానిపై గైడ్ లైన్స్ రూపొందించారు. అర్హతలు ఇవే. రేషన్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలి వయస్సు 18 నుంచి 60 ఏళ్ల మధ్య - మిగతా3లో



## సంపన్న మిత్రుల కోసం మోదీ ప్రజలను దోచుకుంటున్నారు

- సీఎన్‌జీ ధరల పెంపుపై కాంగ్రెస్ ఫైర్
- మరోసారి సీఎన్‌జీ ధరల పెరుగుదలపై కాంగ్రెస్ ఫైర్
- ప్రధాని మోదీని ఇన్‌ఫ్లేషన్ మ్యాన్ అంటూ ఘాటు వ్యాఖ్యలు

## తల్లిదండ్రులకు బిగ్ రిలీఫ్..

- ఆ విషయంలో ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వం సీరియస్ వార్నింగ్!
- తెలంగాణ విద్యాశాఖ ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీలకు కీలక హెచ్చరిక జారీ
- విద్యార్థులు, తల్లిదండ్రుల వ్యక్తిగత సమాచారాన్ని థర్డ్-పార్టీ ఏజెన్సీలకు విక్రయిస్తే చట్టపరమైన, క్రిమినల్ చర్యలు తప్పవు
- డేటా గోప్యతను కాపాడి, విద్యార్థుల ప్రైవసీకి భంగం కలిగించకుండా చూడాలని రాష్ట్రంలోని అన్ని పాఠశాలకు ఆదేశాలు జారీ చేసింది




హైదరాబాద్

ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీల యాజమాన్యాలకు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ గట్టి హెచ్చరిక జారీ చేసింది. అడ్మిషన్ల పేరుతో సేకరిస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రుల వ్యక్తిగత సమాచారాన్ని కొందరు అక్రమార్కులు ప్రైవేట్ ఏజెన్సీలకు విక్రయిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ కీలక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థుల పేర్లు, వారి మొబైల్ నంబర్లు, తల్లిదండ్రులు లేదా గార్డియన్ల ఫోన్ నంబర్లు, ఇంటి అడ్రస్ వంటి అత్యంత గోప్యమైన, సున్నితమైన సమాచారాన్ని ఎట్టి - మిగతా3లో

మహాన్ న్యూస్

# గుంజల్ పహాడ్ గ్రామంలో షెడ్యూల్ కులాలపై కుల వివక్ష

**దళితులు వెళ్లే శివాలయానికి మేము వెళ్లాలా అంటూ మరో శివాలయ నిర్మాణం**

**దళితులు బొడ్రాయి బోనాలు చేస్తే , ఆధిపత్య కులాలు బోనాలు చేయని వైనం**

**హనుమాన్ దేవాలయం, రామాలయలు అగ్రకులాల ఇళ్లలోనే నిర్మాణం.**

**గుంజలపాడు గ్రామంలో రోజురోజుకు కుల వివక్షత వల్ల కక్షలు పెరుగుతున్న వైనం**

**ఈ సంఘటన పై రంగారెడ్డి జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్లు గుంజల్పహాడ్ గ్రామాన్ని సందర్శించాలి**

**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దళితులకు రక్షణ ఏది**

**గ్రామ ప్రజలందరి మధ్య చిచ్చు పెడుతూ, వివక్షతకు కారణమైన వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు చేపట్టాలి**

**బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ డిమాండ్**

**షా నగర్ మహాన్ న్యూస్ మే 26:** భారతదేశంలో స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్న దేశంలో 20 శాతం ఉన్న దళితులపై వివక్షత తరతరాలుగా కొనసాగుతూనే ఉంది, పాలకులు మారిన, ప్రభుత్వాలు మారిన, దళితులపై వివక్షత మాత్రం మారటం లేదు, ప్రజలలో పరివర్తన మాత్రం తీసుకురావడంలో అధికారంలోకి వచ్చిన పార్టీలు విఫలమైనవి అని చెప్పుకోవచ్చు, వివరాల్లోకి వెళ్తే తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా చౌదర్ గూడా మండలం గుంజల్ పాడు గ్రామంలో దళిత కుటుంబాలు అగ్రకులాల చేతిలో కుల వివక్షకు గురవుతున్నారు, గత సంవత్సరం నిర్వహించిన బొడ్రాయి పండుగ సందర్భంగా గుంజల్ పహాడ్ గ్రామంలో గ్రామ పెద్దలు అందరూ కలిసి రామాలయం హనుమాన్ దేవాలయం నిర్మాణం చేపట్టినారు, అయితే ఆ శివాలయ నిర్మాణం గ్రామస్తులందరితోపాటు దళితులు కూడా పాల్గొని అందరితో పాటుగా నిర్మాణంలో తమతోషిన సహాయాన్ని అందించి శివాలయం కట్టడానికి శంకుస్థాపన చేశారు, ఆ శివాలయం 50% నిర్మాణం పూర్తయిన తర్వాత దళితులు విరాళాలతో నిర్మించిన శివాలయం మనకెందుకు కుల వివక్ష ధోరణితో మనం మన అగ్రకులాల ఇళ్ల మధ్యనే మరొక శివాలయాన్ని నిర్మించుకుందాం అని కొంతమంది ఆధిపత్య కులాల చెందిన వ్యక్తులు కులవివక్షతో ఆలోచిస్తూ , వారు పెట్టిన చిచ్చు వల్ల గుంజల్ పాహాడ్డు గ్రామం అట్టుడికి పోవడానికి కారకులైనారు, కొంతమంది దురంకార కుల వివక్షత వల్ల మరొక శివాలయం నిర్మించారు, ఒకే గ్రామంలో రెండు శివాలయాలు దళితులకు అగ్రకులాలకు వేరువేరుగా దేవాలయాలు ఉండటమేంటని దళితులు ప్రశ్నిస్తున్నారు, చదువుకున్న సమాజంలో తిరుగుతున్న దళిత యువత దీనివల్ల సమాజం కలిసి ఉంటుందా విడిపోతుందా మీరే ఆలోచించండి అంటూ ప్రశ్నిస్తున్నారు, ప్రజలందరూ ఐక్యంగా ఉండాలనే సోయి మర్చిపోయి కుల జాడ్యం నెత్తికెక్కించుకొని ప్రజల మధ్యన చిచ్చు పెడుతూ గొడవలకు అలజడికి కారణమవుతున్నారు దేవుడికి కులాన్ని అంటగడుతూ, కులానికి కులాల మధ్య చిచ్చు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నిస్తే , అప్పుడు కొంతమంది అగ్రకులాలకు చెందిన వ్యక్తులు ఆలయంలో శివలింగం బదులుగా వినాయక విగ్రహాన్ని ప్రతిష్టిద్దాం గొడవను తాత్కాలికంగా సద్దుమణిగేటట్లు చేసి, మళ్లీ ఎవరికి తెలియకుండా శివలింగం ఏర్పాటు చేశారు, ఒక సంవత్సరం తర్వాత బొడ్రాయి బోనాలు చేయాల్సి ఉంటే, అయితే అప్పుడు అగ్రకులాలు అందరు కలిసి మాట్లాడుకుని దళితులు ఎవరు బోనం చేసినా , మన కులాలలో ఒకరు కూడా బోనం చేయకూడదు అని ప్రజలను తప్పుడు సమాచారా పంపించి, దళితుల బోనాలతో ఇతర కులస్తుల బోనాలు కలవద్దు అని కుల వివక్షతను చూపుతూ అగ్ర కులాలు బోనాలు చేయకుండా కుట్ర పన్నారు, ఆ కులవివక్షతకు కొనసాగింపుగా మళ్లీ ఎవరికి తెలియకుండా శివాలయంలో రాత్రి 2:30 గం (రెండున్నర) గంటల సమయంలో దొంగతనంగా శివలింగం ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తే. వినాయకుని ప్రతిష్టిస్తామన్న గుడిలో శివలింగాన్ని ఎలా ప్రతిష్టిస్తారు, అని దళితులు ప్రశ్నిస్తే మేము మీ దళితుల ఇళ్లకు దగ్గరగా ఉన్న శివాలయానికి రాము మాకు మరో శివాలయం కావాల్సిందే అని దళితులను అవమానంగా మాట్లాడి పంపించారు, ఇంకా దళితులపైన వివక్ష కొనసాగిస్తూ, తిరిగి దళితులపైనే తప్పుడు ప్రచారాలను చేస్తూ, ఈ గొడవకు కారణం దళితులే అనే విధంగా పరిస్థితులను సృష్టిస్తూ కొంతమంది మీడియా మిత్రులను, రాజకీయ నేపథ్యం ఉన్న పెద్దమనుషులను తీసుకొచ్చి వారికి



అబద్ధాలు చెబుతూ, గ్రామంలో దళితులను మరింత అవమానాలకు గురిచేస్తు , అగ్రకులాలు తప్పుచేసి ఆ తప్పుని దళితులకు అంటగట్టాలని చూస్తున్నారు. మీడియా మిత్రుల సమక్షంలో ఆ తప్పు దళితుల దళితుల పైనే నెట్టేయడానికి ప్రయత్నిస్తున్నారు, ఇలాంటి కుల పిచ్చి మనుషుల వల్ల హిందూ సమాజం చీలికకు గురవడమే కాకుండా నిరంతరం తమలో తామే గొడవలు పడుతూ, సమాజం బలహీనపడుతుందనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఈ సంఘటన తెలుసుకున్న బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ ఇలాంటి వివక్షతను ఖండిస్తూ, తక్షణమే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారు మరియు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ గారు గుంజలపాడు గ్రామాన్ని సందర్శించి, గ్రామంలో నెలకొన్న వివాదాన్ని సద్దుమణి ఎందుకు ప్రభుత్వపరమైన, చట్టపరమైన చర్యలు చేపడుతూ, ఆ గ్రామంలో అలజడికి, కులాల పేరుతో వివక్షత చూపుతూ, ప్రత్యక్షంగా పరోక్షంగా కారణమైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొంతమంది నాయకుల పేర్లు తెలిసిన పూర్తి వివరాలు తెలిసిన తర్వాత మీడియా ముందు ప్రస్తావిస్తానని అంతవరకు దళిత సమాజానికి ప్రభుత్వము అన్ని రాజకీయ పార్టీలు కుల సంఘాలు ప్రజా సంఘాలు, అండగా ఉండాలని తెలిపారు.ల

## జూన్ 3వ తేదీన కోహెడలో జరిగే గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కార్యక్రమమునకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు.



**మహాన్ న్యూస్ రంగారెడ్డి బ్యూరో మే 26:** మంగళవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, మల్కాజిగిరి పోలీసు కమిషనర్ సుమతీలతో కలిసి కోహెడలో జరిగే ముఖ్యమంత్రి కార్యక్రమమునకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదిబట్ల సర్కిల్ తొర్రూర్ డివిజన్ పరిధి కోహెడ రెవిన్యూ సర్వే నంబర్ 167/1లో కోహెడ వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుకు జూన్ నెల 3న ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం 239 ఎకరాలు కేటాయించిన నేపథ్యంలో 167/1లో సాగు చేసుకుంటున్న రైతులను గుర్తించి అర్హులైన రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడ 239 ఎకరాలలో అంతర్జాతీయ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయమును నిర్మించడం జరుగుతుందని , తెలంగాణకు ఃణిహారంలగా కోహెడ మార్కెట్ ఉంటుందని తెలిపారు. జూన్ 3న శంకుస్థాపన కార్యక్రమమును ముఖ్యమంత్రి చేతులమీదుగా చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అందరికీ నాయ్యం చేయడం జరుగుతుందని అన్నారు. మల్కాజిగిరి పోలీసు కమిషనర్ సుమతీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యక్రమమునకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ నుండి పూర్తి సహకారం అందించి విజయవంతం అయ్యేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కీలక ఖనిజాల సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి 20 బిలియన్ డాలర్లు సమీకరణ


కేంద్రీకృత ప్రపంచ సరఫరా నెట్‌వర్క్‌లపై ఆధారపడటాన్ని తగ్గించడం, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఆర్థిక భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా క్వాడ్ దేశాలు (భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్) కీలక నిర్ణయం తీసుకున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడుల రూపంలో కీలక ఖనిజాల సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి 20 బిలియన్ డాలర్ల వరకు సమీకరించేందుకు ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను ఆవిష్కరించాయి. ఈ మేరకు భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ సంయుక్తంగా 'క్వాడ్ క్రిటికల్ మినరల్స్ ఇనిషియేటివ్ ఫ్రేమ్‌వర్క్'ను విడుదల చేశాయి.

**ఫ్రేమ్‌వర్క్‌లో కీలక అంశాలు**

ఈ ఫ్రేమ్‌వర్క్ అధునాతన సాంకేతికతలు, స్వచ్ఛ ఇంధన వ్యవస్థలు, సెమీ కండక్టర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, టెలీ కమ్యూనికేషన్లు, రక్షణ రంగ తయారీకి అవసరమైన కీలక ఖనిజాల తవ్వకం, శుద్ధి, పునరుద్ధరణలో సహకారానికి ఒక విస్తృతమైన మార్గసూచిగా మారనుంది. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో కీలక ఖనిజాలు, సముద్ర భద్రత, ఇంధన సమస్యలపై క్వాడ్ విదేశాంగ మంత్రులు ఢిల్లీలో సమావేశమై చర్చలు జరిపిన అనంతరం ఈ పరిణామం చోటుచేసుకుంది.

**ఢిల్లీలో క్వాడ్ సమావేశం**

కాగా, ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో క్వాడ్ విదేశాంగ మంత్రులు సమావేశం మంగళవారం జరిగింది. ఈ మీటింగ్‌లో భారత్, ఆస్ట్రేలియా, జపాన్, అమెరికాకు చెందిన విదేశాంగ మంత్రులు పాల్గొన్నారు. ఈ క్రమంలో ప్రపంచ ఇంధన పరివర్తన, ఉన్నత సాంకేతిక పరిశ్రమలకు కీలకమైన లిథియం, కోబాల్ట్, నికెల్, గ్రాఫైట్ వంటి అరుదైన ఖనిజాల లభ్యతకు సంబంధించి సరఫరా గొలుసులోని బలహీనతలు, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ పోటీపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో 'క్వాడ్ క్రిటికల్



మినరల్స్ ఇనిషియేటివ్ ఫ్రేమ్‌వర్క్'ను నాలుగు దేశాలు విడుదల చేశాయి. ఈ ఫ్రేమ్‌వర్క్ కింద క్వాడ్ భాగస్వాములు ఆర్థిక విధాన సాధనాలు, వ్యూహాత్మక పెట్టుబడులు ద్వారా సురక్షితమైన, వైవిధ్యమైన, న్యాయమైన ఖనిజ మార్కెట్ల అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రభుత్వ మద్దతుగల ఆర్థిక యంత్రాంగాలు, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం ద్వారా 20 బిలియన్ డాలర్ల వరకు సమీకరించాలనే ప్రతిపాదన ఈ చొరవలో ఒక ప్రధానాంశంగా ఉంది. రుణ సాయం, హామీలు, బీమా, ఈక్విటీ భాగస్వామ్యం, వ్యూహాత్మక ప్రాజెక్టుల కోసం వాణిజ్య ఆఫ్టేక్ ఏర్పాట్లు ఉండవచ్చని ఫ్రేమ్‌వర్క్ తెలియజేస్తోంది. క్వాడ్ దేశాలు 'క్వాడ్ నెక్సస్' ఉన్న ప్రాజెక్టులను గుర్తించి, వాటికి మద్దతు ఇవ్వాలని కూడా యోచిస్తున్నాయి. ఈ చొరవ ప్రపంచ కీలక ఖనిజ సరఫరా గొలుసులలో అధిక కేంద్రీకరణను తగ్గించడంతో పాటు, ఇండో-పసిఫిక్ ప్రాంతమంతటా పారిశ్రామిక స్థితిస్థాపకతను బలోపేతం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఫ్రేమ్‌వర్క్ నియంత్రణా సమన్వయం, జాతీయ భద్రతా రక్షణ చర్యలకు కూడా అధిక ప్రాధాన్యం ఇస్తుంది. ఈ ఫేమ్‌వర్క్‌లో అనుమతులు, లైసెన్సింగ్ వ్యవస్థలను మెరుగుపరచడం, నియంత్రణ ప్రక్రియలను క్రమబద్ధీకరించడం, జియోగ్రాఫికల్ మ్యాపింగ్, వనరుల అంచనాలో సాంకేతిక నైపుణ్యాన్ని పంచుకోవడం వంటి విషయాలలో తాము సహకరించుకుంటామని క్వాడ్ సభ్యదేశాలు తెలిపాయి.

## జూన్ 1 నుంచి 'ధరల బాదుడు' మొదలా?

దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఇది కేవలం వాహనదారులకు షాక్ మాత్రమే కాదు.. రాబోయే భారీ ఆర్థిక తుపానుకు సంకేతమా? అనే చర్చ మొదలైంది. అమెరికా--ఇరాన్ యుద్ధం, హర్ముజ్ జలసంధి సంక్షోభం కారణంగా. భారతదేశంలో ఇంధన ధరలను పెంచారు. అయితే ఈ పెంపు ప్రభావం ప్రతి ఇంటి బడ్జెట్‌ను కుదిపేసే పరిస్థితి రావొచ్చని నిపుణులు అంటున్నారు. ఇటు.. సోమవారం మే 25న పెట్రోల్ పై లీటర్‌కు రూ. 2.61 డీజిల్‌పై 2.71 చొప్పున పెరిగింది. ఆర్థిక వ్యవస్థలో రవాణా రంగానిది ముఖ్యపాత్ర. కూరగాయల నుంచి పాలు వరకు.. ఆన్‌లైన్ డెలివరీ నుంచి విమాన టికెట్ల వరకు.. అన్నీ డీజిల్, పెట్రోల్‌పైనే ఆధారపడతాయి. దాంతో ఇంధన ధరలు పెరిగిన ప్రతిసారీ ఆ ప్రభావం సామాన్యుడి జేబుపైనే పడుతుంది. ముందుగా ప్రజా రవాణాలో బస్సులు, ఆటోలు, క్యాబ్‌లు, ట్యాక్సీల ఛార్జీలు పెరగొచ్చని తెలుస్తోంది. సరుకు రవాణా ఖర్చులు పెరిగితే మార్కెట్‌లో కూరగాయలు, పండ్లు, ధాన్యాలు, పాల ధరలు మరింత పెరగొచ్చు. ఇప్పటికే కమర్షియల్ గ్యాస్ ధరలు పెరిగాయి. త్వరలోనే గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ రేట్లు కూడా పెరగొచ్చని అంచనా. ఇక ఫుడ్ డెలివరీ యాప్‌లు, ఈ-కామర్స్ కంపెనీలు కూడా డెలివరీ ఛార్జీలను పెంచవచ్చు. ప్రస్తుతం డిస్కౌంట్లతో వినియోగదారులను ఆకర్షిస్తున్న కంపెనీలు.. పెరిగిన లాజిస్టిక్స్ ఖర్చుల కారణంగా ఆ ఆఫర్లను తగ్గించే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి దారుణంగా మారే ప్రమాదం ఉంది. ట్రాక్టర్లు, మోటార్లు, నీటి పంపులు వంటి వ్యవసాయ పరికరాల కోసం రైతులు డీజిల్‌పైనే ఆధారపడతారు. డీజిల్ ధరలు పెరగడం వల్ల సాగు ఖర్చులు పెరిగి.. చివరకు ఆ భారం ఆహార ధరల రూపంలో ప్రజలపైనే పడుతుంది. ఇప్పటివరకు ఇన్‌ఫ్లేషన్ ను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గిస్తూ వచ్చింది. కానీ అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు పెరగడం, అమెరికా--ఇరాన్ ఉద్రిక్తతలు చల్లారే సూచనలు లేకపోవడం, హర్ముజ్‌లో అనిశ్చితితో రాబోయే రోజుల్లో మరిన్ని ధరల పెంపు తప్పదన్న చర్చ వినిపిస్తోంది.

## సంపన్న మిత్రుల కోసం మోదీ ప్రజలను దోచుకుంటున్నారు

దేశ రాజధాని ఢిల్లీలో సీఎన్‌జీ ధరలను కేంద్రం మరోసారి పెంచడంపై కాంగ్రెస్ మండిపడింది. కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సంపన్న స్నేహితులకు ప్రజలను నుంచి దోచిపెడుతున్నారని ఆరోపణలు గుప్పించింది. గత 12 రోజుల్లోనే నాలుగు సార్లు సీఎన్‌జీ ధరలు పెంచారని పేర్కొంటూ ప్రధాని మోదీ 'ఇన్‌ఫ్లేషన్ మ్యాన్' అంటూ వ్యగ్యాస్త్రాలు సంధించింది. ఢిల్లీలో సీఎన్‌జీ ధరలను మంగళవారం కిలోకు రూ.2 కేంద్ర ప్రభుతం పెంచింది. తాజా పెంపుతో దేశ రాజధానిలో సీఎన్‌జీ ధర రూ.83.09కి చేరింది. గత 15 రోజుల వ్యవధిలో కేంద్ర ప్రభుత్వం నాలుగోసారి ధరలను పెంచింది. మే 15, 26 తేదీల్లో రూ.2 చొప్పున, మే 18, 23 తేదీల్లో రూ.1 చొప్పున ధరలు పెరిగినట్లు కాంగ్రెస్ విమర్శించింది. సీఎన్?జీ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ సోషల్? మీడియా వేదిక ఎక్స్‌లో స్పందించింది. "ఇన్‌ఫ్లేషన్ మ్యాన్ మోదీ ప్రజలపై కొరడా ఝులిపించారు. సీఎన్‌జీని మళ్లీ రూ.2 పెంచారు. కేవలం 12 రోజుల్లోనే రూ.6 పెరిగింది" అంటూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు ఎక్కు పెట్టింది.

సామాన్య ప్రయాణికులపై ప్రభావం ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో అత్యధిక సంఖ్యలో క్యాబ్‌లు, ఆటోలు, టాక్సీలు, పబ్లిక్ రవాణా వాహనాలు సీఎన్‌జీపైనే నడుస్తుంటాయి. వరుసగా ధరలు పెరుగుతుండటం వల్ల రవాణా ఖర్చులు పెరిగి, ఆ ప్రభావం సామాన్య ప్రయాణీకులపై పడే అవకాశం ఎక్కువగా ఉంది. ప్రత్యామ్నాయ ఇంధనంగా భావించే సీఎన్‌జీ ధరలు కూడా ఇలా రికార్డు స్థాయికి చేరుతుండటం పట్ల వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతానికి ఈ ఇబ్బంది కేవలం ఢిల్లీ వాహనదారులకు మాత్రమే. అయితే, అంతర్జాతీయంగా ముడి చమురు, సహజ వాయువు ధరల పెరుగుదల ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాల్లో కూడా ఇంధన కంపెనీలు ధరలను పెంచే అవకాశం ఉంది. ఇదే సమయంలో పెట్రోల్, డీజిల్ ధరలు కూడా వరుసగా పెరుగుతుండటంతో రవాణా, లాజిస్టిక్స్ ఖర్చులు మరింత అధికమయ్యే పరిస్థితి నెలకొంది.

**విమర్శలను ఖండించిన కేంద్రం**

సీఎన్?జీ ధరల పెంపుపై వస్తున్న విమర్శలను కేంద్ర ప్రభుత్వం ఖండించింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు పెరగడంతో వినియోగదారులపై భారం తగ్గించేందుకు మార్చి 27న పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.10 చొప్పున తగ్గించినట్లు పెట్రోలియం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ తెలిపారు. ఈ నిర్ణయం వల్ల కేంద్రానికి సుమారు రూ.14 వేల కోట్ల పన్ను ఆదాయం తగ్గిందని పేర్కొన్నారు.

**గత 12 ఏళ్లలో ఆర్థిక విధ్వంసం : మనీశ్ తివారీ**

కాంగ్రెస్ ఎంపీ మనీశ్? తివారీ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలను తప్పుపడుతూ, బీజేపీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటోందని ఆరోపించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్? ఇటీవల ప్రస్తావించిన ఇంధనం, ఎరువులు, ఫారిన్ ఎక్స్చేంజ్ సంక్షోభాలపై స్పందించిన తివారీ గత 12 ఏళ్లలో జరిగిన ఆర్థిక విధ్వంసమే దీనికి కారణమని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన విమర్శలు చేశారు. దేశంలో ఇంధన దిగుమతులపై ఆధారపడటం పెరిగిందని తివారీ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ అవసరాల్లో 88 శాతం ముడి చమురును దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.102.12కి చేరడమే ఇందుకు నిదర్శనమన్నారు. అలాగే ఎరువుల దిగుమతుల ఖర్చు 2025-26 ఆర్థిక సంవత్సరానికి 18 బిలియన్ డాలర్లకు చేరిందని, 2013-14లో ఇది కేవలం 6.58 బిలియన్ డాలర్లే అని పేర్కొన్నారు. విదేశీ మారకపు విలువ విషయంలో కూడా రూపాయి బలహీనపడిందని, 2014 మే 16న ఒక డాలర్ విలువ రూ.58.50 ఉండగా ప్రస్తుతం అది రూ.95.32కు చేరిందని వివరించారు.

## భారత్, అమెరికా మధ్య ల్యాండ్‌మార్క్ డీల్

వ్యూహాత్మక ఖనిజాలు, అరుదైన లోహాల మైనింగ్, ప్రాసెసింగ్, వాటి సురక్షిత సరఫరాలే లక్ష్యంగా భారత్-అమెరికాలు మంగళవారం చారిత్రాత్మక ద్వైపాక్షిక ఒప్పందంపై సంతకాలు చేశాయి. అంతర్జాతీయంగా తీవ్రమైన పోటీ నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఈ ఒప్పందానికి అత్యంత వ్యూహాత్మక ప్రాధాన్యత ఉందని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చలు, అలాగే క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం అనంతరం ఆయన ఈ మైలురాయి లాంటి ఒప్పందాన్ని అధికారికంగా ప్రకటించారు.

ఒప్పందంపై సంతకాలు చేసిన అనంతరం విదేశాంగ మంత్రి జైశంకర్ మాట్లాడుతూ, "వ్యూహాత్మక ఖనిజాలు (క్రిటికల్ మినరల్స్?), అరుదైన లోహాలు (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్?) మైనింగ్?, ప్రాసెసింగ్?, వాటి సరఫరాలను సురక్షితం చేసేందుకుగాను ఈ రోజు భారత్-అమెరికా ద్వైపాక్షిక ఫ్రేమ్?వర్క్?పై సంతకాలు చేస్తున్నాము" అని ప్రకటించారు. క్వాడ్

## ఆల్ పార్టీ సమీక్ష సమావేశం (ఎఅతీ) పై అవగాహన సదస్సు ముఖ్య గౌరవ అతిథి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జోనల్ ఆఫీసర్.



**మహాన్ న్యూస్ మే 26 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ జోనల్ ఆఫీసులో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ ఈ ఆర్ ఓ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ సర్వ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. రాబోయే ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ(ఎఅతీ) కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ అలాగే క్షేత్రస్థాయిలో బి ఎల్ వోలు మరియు బిఎల్ఎ లు ఏ విధంగా సమన్వయంతో పనిచేయాలనే విధానంపై ఈ సమీక్ష సమా వేషములో సుదీర్ఘంగా చర్చించారు ఓటరు జాబితాలు మార్పులు చేర్పులు సవరణల ప్రక్రియను పారదర్శకంగా విజయవంతంగా పూర్తి చేయడానికి అనుసరించవలసిన వ్యూహాలపై జోనల్ కమిషనర్ పలు సూచనలు చేశారు ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తరపున కుత్బుల్లాపూర్ యోజకవర్గం ముఖ్య నాయకులు మహమ్మద్ జాకీర్, బేక్ శ్రీను, బైరి ప్రశాంత్, శివ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటి వెంకటేష్ గారి 62వ పుట్టినరోజు సందర్భంగా అభినందనలు మీ అన్న కర్నాటి మనోహర్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు 62వ పుట్టినరోజును ఘనంగా జరుపుకుంటున్న నా తమ్ముడు చండూర్ మాజీ జడ్పిటిసి మరియు నాకు అత్యంత సన్నిహితుడు కర్నాటి వెంకటేశం గారి 62వ జన్మదినము సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఆశీర్వాదాలు తెలుపుతూ మీ అన్న కర్నాటి మనోహర్ మహేశ్వరం తమ్ముడు నీవు రాబోయే రోజుల్లో కాబోయే ఎమ్మెల్యేగా గెలిచి లిచి శాసనసభలో మన పద్మశాలీల గళాన్ని వినిపించి మన పద్మశాలీలకు నేత కార్మికులకు చేనేత కార్మికులకు నిరుపేద కార్మికులకు అట్టడుగు వర్గాలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు అట్టడుగు వర్గాలకు అందరికి కూడా మీ యొక్క సేవలను అందించాలని నీవు తెలంగాణ శాసనసభలో అడుగుపెట్టి గతంలో స్వాతంత్రం సిద్ధించిన తొలినాళ్లలో మన పద్మశాలి పులులు ముగ్గురు వారి యొక్క పేర్లు, కొండా లక్ష్మణ్ బాపూజీ, పెండెం వాసుదేవారావ్, గంగుల భూమయ్య, పులివీరన్న, టైగర్ నరేంద్ర, దేవరకొండ విఠల్రావు, వన్నాల శ్రీరాములు, రుమాండ్ల రామచంద్రయ్య, ఎల్ రమణ, గుండు సుధారాణి, చింతా ప్రభాకర్, మరి ఇంతమంది పద్మశాలి ముద్దుబిడ్డలు మన అసెంబ్లీలో మన శాసనసభలో వారి యొక్క గళాన్ని వారి యొక్క కలాన్ని వినిపించినారు మరి ఇప్పుడు కూడా నీవు వారి యొక్క అడుగుజాడల్లో నడవాలని వారి అంతటి పేరు ప్రతిష్టలు తేవాలని కోరుకుంటూ ఒక ఎమ్మెల్యేగా ఒక ఎమ్మెల్సీగా ఒక మంత్రిగా మీరు ప్రమాణ స్వీకారం చేయాలని ఆ యొక్క దృశ్యాన్ని నేను నా యొక్క కళ్ళతో చూడాలని చూసి ఆనందించాలని 10 మందితో పంచుకోవాలని నా కర్నాటి ముద్దుబిడ్డ కర్నాటి వెంకటేష్ నా తమ్ముడు కర్నాటి వంశాన్ని నిలబెట్టి ప్రస్తుతం నా తమ్ముడు కర్నాటి అంజన్ గారు అమెరికాలో ఒక స్టేట్ కు ప్రెసిడెంట్ గా పోటీ చేసి కొద్ది తేడాతో ఓడిపోయాడని చింతిస్తున్నాను మరియు రాబోయే రోజుల్లో మన తెలంగాణ రాష్ట్రంలో కర్నాటి వంశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని తీసుకువస్తావని ఆశిస్తూ ఆకాంక్షిస్తూ మీ అన్న కర్నాటి మనోహర్ మహేశ్వరం మీరు మరిన్ని పుట్టినరోజులు జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ మీ అన్న కర్నాటి మనోహర్, కే ఎం ఆర్ అంటేనే కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్ దట్ ఇస్ కర్నాటి దిస్ ఇస్ మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గం ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు

## జూన్ 3వ తేదీన కోహెడలో జరిగే గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కార్యక్రమమునకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు.


**మహాన్ న్యూస్ రంగారెడ్డి బ్యూరో మే 26:** మంగళవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, మల్కాజిగిరి పోలీసు కమిషనర్ సుమతీలతో కలిసి కోహెడలో జరిగే ముఖ్యమంత్రి కార్యక్రమమునకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదిబట్ల సర్కిల్ తొర్రూర్ డివిజన్ పరిధి కోహెడ రెవిన్యూ సర్వే నంబర్ 167/1లో కోహెడ వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుకు జూన్ నెల 3న ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం 239 ఎకరాలు కేటాయించిన నేపథ్యంలో 167/1లో సాగు చేసుకుంటున్న రైతులను గుర్తించి అర్హులైన రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడ 239 ఎకరాలలో అంతర్జాతీయ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయమును నిర్మించడం జరుగుతుందని , తెలంగాణకు ఎణిహారంలగా కోహెడ మార్కెట్ ఉంటుందని తెలిపారు. జూన్ 3న శంకుస్థాపన కార్యక్రమమును ముఖ్యమంత్రి చేతులమీదుగా చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అందరికీ న్యాయ్యం చేయడం జరుగుతుందని అన్నారు. మల్కాజిగిరి పోలీసు కమిషనర్ సుమతీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యక్రమమునకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ నుండి పూర్తి సహకారం అందించి విజయవంతం అయ్యేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్త వడదెబ్బ మరణాలు ఆందోళనకరం..



ప్రజల ప్రాణాలపై ప్రజా ప్రభుత్వం శ్రద్ధ చూపకపోవడం విచారకరం.
సెలబ్రిటీలకు,నాయకులకు, అధికారులకు సామాజిక భాద్యత లేదా? దాసు సురేశ్, బీసీ రాజ్యాధికార సమితి తెలంగాణలో పెరుగుతున్న తీవ్ర ఎండలు, వడగాలులతో ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వందలాది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విచారకరమని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ఆవేదన వ్యక్తం చేశారు . ప్రధానంగా దినసరి కూలీలు, ధాన్యం కుప్పల వద్ద కాపలా ఉంటున్న రైతులు, పేదవర్గాలు ప్రజలే ఈ మరణాలకు గురవ్వడం గర్హనీయమన్నారు..17 ఏళ్ల వెంకటేష్ సహా మృతి చెందిన కుటుంబాలకు బీసీ రాజ్యాధికార సమితి తరపున ప్రగాఢ సంతాపం తెలిపారు.. పతీ యేటా వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రతలతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ్రాఎజలు, జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, స్థానిక యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు.వాతావరణ శాఖ కేవలం ఉష్ణోగ్రతలు ప్రకటించడం కాకుండా ప్రభావవంతమైన హెచ్చరికలు, గ్రామస్థాయి ప్రచారం చేయడం మరిచారన్నారు.. సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు తమ భాద్యతగా కూడళ్లలో చలివేంద్రాలు, ప్రథమ చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. సెలబ్రిటీలు కేవలం ధనార్జన,వ్యాపార ప్రకటనలకే పరిమితం కాకుండా ప్రజారోగ్య అవగాహన కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజల ప్రాణాలను కాపాడటంలో ప్రజా ప్రభుత్వం అన్ని విభాగాలను సమన్వయం చేయకపోవడం వల్లనే తీవ్ర ప్రాణ నష్టం కలిగిందన్నారు.. ప్రభుత్వం వెంటనే రాష్ట్ర సమాచార శాఖను అప్రమత్తం చేయాలనీ,అన్ని గ్రామాల స్థాయిలో హీట్ యాక్షన్ ప్లాన్ అమలు చేయాలనీ,చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఆరోగ్య శాఖ ప్రజలకు ాాా ను అందుబాటులో ఉంచాలని దాసు సురేశ్ డిమాండ్ చేశారు.. కూలీలు, కార్మికులకు రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో హీట్ స్ట్రోక్ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ,వడదెబ్బ మృతుల కుటుంబాలకు తక్షణ ఆర్థిక పరిహారాన్ని అందజేయాలన్నారు..ప్రాణం కోల్పోయిన తర్వాత చేసే సాయం కంటే ముందే మేల్కొని ప్రజలను కాపాడటం ప్రజా ప్రభుత్వ విధానం కావాలని ముఖ్య మంత్రిని కోరారు..

## రఘుపతి వెంకటరత్నం వర్ధంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్




**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు స్వర్గీయ రఘుపతి వెంకటరత్నం నాయుడు గారి జయంతి సందర్భంగా వీరికి మరొకసారి అభినందనలు శుభాకాంక్షలు వీరు రచయిత సంఘసంస్కర్త వీడియో ఒక జననం అక్టోబర్ , 1,1862, రోజున జన్మించినవాడు వీరి యొక్క మరణం మే , 26,1939, రోజున వీరు మరణించిన విద్యావేత్తగా సంఘసంస్కర్తగా పవిత్రతకు సంకేతం బ్రహ్మర్షిగా భారతదేశంలోని తెలుగు ప్రాంతాల్లో పేరుపొందిన వ్యక్తి సంఘసంస్కరణ ఉద్యమం ఉన్న బ్రహ్మ సమాజం అన్న గుర్తుకు వచ్చే పేరు కందుకూరి వీరేశలింగం పంతులతో పాటు రఘుపతి వెంకటరత్నం నాయుడు ఇదే వీరి మరణము 1939 మే 26 వయసు 76 సంవత్సరంలో వృత్తి విద్యావేత్త సంఘసంస్కర్త జీవిత విశేషాలు రఘుపతి వెంకటరత్నం నాయుడు 1862 అక్టోబర్ 1 మచిలీపట్నంలోని తెలగ నాయుళ్ల ఇంట జన్మించినాడు తండ్రి అప్పయ్య నాయుడు సుబేదారుగా పనిచేస్తూ ఉత్తర భారత నా ఉండడంతో నాయుడు విద్యాభ్యాసం చాందా చంద్రపూర్ నగరంలో మొదలైంది హిందీ ఉర్దూ పాలసీ భాషలలో ప్రవేశం కలిగింది తండ్రికి హైదరాబాద్ బదిలీ కావడంతో ఇక్కడ నిజాం ఉన్నత పాఠశాలలో చదువు కొనసాగించాడు ఆ తరువాత మద్రాస్ క్రిస్టియన్ కళాశాలలో పట్టభద్రుడై తరువాత ఎం ఏ ఎల్ టి కూడా పూర్తి చేశాడు తల్లి గారైన శేషమ్మ విష్ణు భక్తురాలు ఆమె సుగుణ సంపన్నురాలు పవిత్రుడైన మానవుని కుల మతాల గురించి పట్టించుకోరాదు అని వారు ఆమె ఎంఏ కాగానే 1894 నుంచి 1899 వరకు బందరు లోని నోబుల్ కళాశాలలో ఆచార్యుడిగా పనిచేశాడు తరువాత మద్రాసు పచ్చయప్ప కళాశాలలో ఇంగ్లీష్ వాచారునిగా పనిచేశాడు 1904లో కాకినాడలోని పిఠాపురం రాజా కళాశాల పి.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ గా ప్రమాణ స్వీకారం చేసి సుదీర్ఘకాలం అదే పదవిలో కొనసాగినాడు 1911 లో కళాశాలలో మొదటిసారిగా స్త్రీలను చేర్చుకుని సహవిద్యకు ఆధ్యుడయ్యాడు 1925లో మద్రాస్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యా ఆంధ్ర విశ్వ కళాపరిషత్ బిల్లును రూపొందించి శాసనసభలో ఆమోదింపజేశాడు 1924లో బ్రిటిష్ ప్రభుత్వం చే నైట్ హుడ్ పురస్కారాన్ని పొందాడు 1927లో పరిషత్తు మొదటి స్నాత ఉత్సవంలో నాయుడును గౌరవ డాక్టరేట్ గా సత్కరించింది 1884లో బిఎ చదువుతూ ఉండగానే నాయుడుకు పెళ్లి అయింది 1889 లో భార్య మరణించిన తర్వాత మళ్లీ పెళ్లి చేసుకోకుండా జీవితాంతం తెల్లటి దుస్తులు ధరించాడు ఆయనను శ్వేతాంబర రుషి అనేవారు వేద విద్యార్థులను అనాథలను చేరదీసి విద్యాబుద్ధులు చెప్పించేవాడు తన నెలసరి ఆదాయంలో కొద్ది భాగం ఉంచుకొని మిగతాది బీద విద్యార్థులకే వినియోగించేవాడు విజ్ఞానాభివృద్ధి కొరకు తన గురువైన డాక్టర్ మిల్లర్ పేరిట మద్రాస్ విశ్వవిద్యాలయంలో పదివేల రూపాయలతో ఒక నిధిని ఏర్పాటు చేశాడు 1939 మే 26న రఘుపతి వెంకటరత్నం నాయుడు మరణించినాడు ప్రసిద్ధికెక్కిన గురు శిష్యుల జంటలు చెప్పేటప్పుడు రఘుపతి వెంకటరత్నం నాయుడు వేటూరి రామకృష్ణారావు జంటని తప్పకుండా చెప్పుకుంటారు ప్రముఖ సినిమా నిర్మాత పంపిణీదారు దర్శకుడు అయిన రఘుపతి వెంకయ్య నాయుడు ఈయన గారికి సోదరుడు, నేడు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు కర్నాటి

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక సమావేశంలో పాల్గొన్న కర్నాటి



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** గద్వాల పట్టణ పట్టణ కేంద్రంలోని పద్మశాలి భవనంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక సమావేశంలో పాల్గొన్న కర్నాటి మనోహర్ మరియు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నేత కార్మికులు చేనేత కార్మికులు పద్మశాలీలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క సమావేశాన్ని దిగ్విజయపరిచినందుకు అభినందనలు శుభాకాంక్షలు తెలియపరుస్తూ ఎల్బీనగర్ పద్మశాలి సంఘం తరఫున జిల్లా నరేందర్ ఒక ప్రకటన విడుదల చేశారు మరి ఈ యొక్క సమావేశంలో చేనేత ఐక్యవేదిక సమావేశానికి అధ్యక్షత వహించినటువంటి రాపోలు వీర మోహన్ మరియు గౌరవ పెద్దలు మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు వారు మాట్లాడుతూ ఇన్ని రోజులు ఒక లెక్క రేపటి నుండి మరొక్క లెక్క మన నేత కార్మికుల చేనేత కార్మికుల లెక్కలు మొత్తం తీసి మనకు రావలసిన రాయితీలు మనకు రావలసిన వాటాలు దానికోసం నేను అహర్నిశలు కృషి చేస్తా ఉన్నాను మీరు అందరూ కూడా నాకు సహకరించండి అని మాట్లాడం జరిగింది మరియు పెద్దలు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మాట్లాడుతూ గత 70 సంవత్సరముల నుండి మన బ్రతుకులు దిన దిన గండం గా బ్రతుకులు ఈడుస్తూ నేసిన నేతకు గిట్టుబాటు ధర రాక నూడు ధరలు ఆకాశం వైపు చూస్తూ మరియు జీఎస్టీ పెరిగింది పద్మశాలీల బ్రతుకులు నేత కార్మికుల బతుకులు చేనేత కార్మికుల బతుకులు చాలా దీనస్థితిలో ఉన్నావని మనోరన్న గారు వారి యొక్క ప్రసంగంలో తెలియచేయడం జరిగింది మరి పెద్దలు తెలంగాణ ఉద్యమ నాయకుడు కేసీఆర్ తో పని చేసిన వ్యక్తి ఆయన వ్యక్తి కాదు ఒక శక్తి ఒక శక్తి కాదు భారతదేశంలో 12 శక్తి పీఠాలు ఆ 12 శక్తి పీఠాలలో ఒక శక్తి పీఠం ఆ శక్తిపీఠమే పాశం యాదగిరి అన్నగారు మాట్లాడుతూ మేము కూడా వెనకటికి గొంగళ్లు నేసే వాళ్ళము మీది నేత బతికే మాది కూడా నేత బతికే మేము కుర్ని కార్మికులం మీరు చేనేత కార్మికులు మీరు చేసే పని చేనేతనే మేము చేసే పని చేనేతనే మీరు నేసేదాన్ని దోతి అంటారు మేము నేసేదాన్ని గొంగడి అంటాడు ఈ రెండు కలిపితే గోశి గొంగడి ఎప్పటికి ఒక్కటే అని గోసి లేనిది గొంగడి లేదు గొంగడి లేనిది గోసి లేదు ఈ రెండు కలిపితేనే మానవునికి బట్టలు నేసిన వాళ్ళం గొంగళ్లు నేసినవాళ్లం మా ఇద్దరివి కూడా దగ్గరి సంబంధాలు అని ఆ యొక్క ప్రసంగంలో తెలియచేయడం జరిగింది మరియు స్థానిక నాయకులు గద్వాల్ కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ వారి యొక్క ప్రసంగంలో గద్వాల పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి నేత కార్మికులు చేనేత కార్మికులు పద్మశాలీల స్థితిగతుల గురించి చాలా వివరంగా తెలియపరిచినారు మరియు గద్వాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సోదరి అక్కల రమాదేవి గారు వారి యొక్క ప్రసంగంలో స్త్రీల గురించి స్త్రీలు పడుతున్న బాధల గురించి స్త్రీలు నేస్తున్న చీరల నేసిన చీరకు గిట్టుబాటు ధర రాక పస్తులు ఉంటూ బ్రతుకు గడుపుతున్నారు నేత కార్మికుల స్త్రీలు చేనేత కార్మికుల స్త్రీలు రోజురోజుకు తినడానికి తిండి లేక చేసిన అప్పులకు మిత్తిలు కట్టలేక కన్న బిడ్డల పెళ్లిళ్లు చేయలేక చాలామంది నేత కార్మికులు ఉరి తాళ్ళకు వేలాడుతున్నారని వారి యొక్క ప్రసంగంలో తెలియజేయడం జరిగింది మరి ఇంత మంచి కార్యక్రమాలు నిర్వహించినటువంటి నిర్వాహకులకు అభినందనలు శుభాకాంక్షలు మీ అందరి యొక్క అభిమానిని ఎల్బీనగర్ పద్మశాలి సమాజం నుండి అందరికీ సేవలందిస్తూ మీ అందరి మన్ననలు పొందిన జిల్లా నరేందర్ పద్మశాలి మరి ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పెద్దలు పాశం యాదగిరి గారు కర్నాటి మనోహర్ ఎర్ర మాధవ వెంకన్న నేత పెద్దలు మాజీ ఐఎస్ చిరంజీవి గారు మాజీ ఎమ్మెల్యే పెద్దలు వన్నాల శ్రీరాములు గారు స్థానిక నాయకులు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్, మరియు వీరస్వామి ఏల మహేష్ చిన్న శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది మీ శ్రేయోభిలాషి జిల్లా నరేందర్

## సొంత నిధులతో బోరు వేయించిన గ్రామ సర్పంచ్ దోసాడా మల్లేషలి




**చేవెళ్ల, మే, 26 (మహాన్ న్యూస్)** నవపేట్ మండలం గంగాడ గ్రామంలో తీవ్ర నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఊరట కల్పించేందుకు గ్రామ సర్పంచ్ దోసాడ మల్లేష్ తన సొంత నిధులతో బోరు వేయించి ఆదర్శంగా నిలిచారు. గత కొన్ని రోజులుగా తాగునీటి కొరత కారణంగా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, సమస్యను గుర్తించిన సర్పంచ్ వెంటనే స్పందించి బోరు త్రవ్వించే పనులను చేపట్టారు. బోరు ద్వారా గ్రామానికి నీటి సరఫరా అందుబాటులోకి రావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చూపిన సర్పంచ్‌ను గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు మాట్లాడుతూ ప్రజల కష్టాలను అర్థం చేసుకొని సేవాభావంతో పనిచేస్తున్న సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ చిన్నలు వార్డు సభ్యులు, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తల సనహాక సమావేశం 27-05-26 న మేకల వెంకటేష్ గార్డెన్స్ లో.

**మహాన్ న్యూస్ మే 26 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్.** ఐదవ నెల 27వ తేదీ రోజున బహుదూర్ పల్లి మేకల వెంకటేష్ గార్డెన్లో సాయంత్రం నాలుగు 30 నిమిషాలకు ఏర్పాటుచేసిన సంఘటన సుజన అభియాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ముఖ్య నాయకులు కార్యకర్తలు సనహక సమావేశం శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులు మల్కాజిగిరి పార్లమెంట్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వజ్రష్ యాదవ్ తదితరులు హాజరవుతున్నారు అందుకని కాంగ్రెస్ పార్టీ కుటుంబీకులు శ్రేయోభిలాషులు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో అందరూ పాల్గొనాలని సూచన చేశారు శ్రీశైలం గౌడ్.

# బెంజిమెన్ పియరీ పాల్ జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు స్వర్గీయ బెంజిమెన్ పియరీ పాల్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్ బిపి పాల్ ఎఫ్ ఆర్ ఎస్ వీరి యొక్క జననము 26 మే 1906 మరియు వీరి యొక్క మరణము 14 సెప్టెంబర్ 1989 ఒక భారతీయ మొక్కల పెంపకం దారుడు మరియు వ్యవసాయ శాస్త్రవేత్త ఆయన ఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధన సంస్థకు డైరెక్టర్ గా మరియు భారత వ్యవసాయ పరిశోధన మండలికి మొదటి డైరెక్టర్ జనరల్ గా పనిచేసినాడు ఆయన గోధుమ జన్యు శాస్త్రం మరియు పెంపకం పై పనిచేశాడు కానీ గులాబీ రకాలపై ఆయనకున్న ఆసక్తి కూడా ప్రసిద్ధి చెందాడు వీరి యొక్క పుట్టిన స్థలము ముక్కందుపూర్ పంజాబ్ బ్రిటిష్ ఇండియా వీరి యొక్క మరణము సెప్టెంబర్ 14 1989 వయస్సు 83 సంవత్సరములు అల్మ మీటర్ రంగూన్ విశ్వవిద్యాలయం బీఎస్సీ ఎం ఎస్ సి కేం బ్రిడ్జ విశ్వవిద్యాలయం పీహెచ్డీ వీరి అవార్డులు పద్మ విభూషణ్ 1987 శాస్త్రీయ వృత్తి మొక్కలు పెంపకం భారత వ్యవసాయ పరిశోధన మండలి రోనాల్డ్ డిఫెన్స్ ఇంగ్లాండ్ జీవిత చరిత్ర వాల్ ముకుందాపూర్ లో డాక్టర్ రాల రామ్ మరియు ఇందర్ దేవి దంపతులకు చిన్న కుమారుడిగా జన్మించినాడు వారి కుటుంబం జలంధర్ నుండి వచ్చింది కానీ అతని తండ్రి వైద్యాధికారిగా బర్మాకు వెళ్ళాడు అతను బ్రహ్మ దాస్ పాలుగా జన్మించినాడు కానీ 1914లో మెయిన్మ్యామ్ లోని సెయింట్ మైకేల్ పాఠశాలలో ఉన్నప్పుడు తన పేరును మార్చుకున్నాడు పాఠశాలలోని గులాబీల తోట వాటిపై అతని ప్రారంభ ఆసక్తి ప్రేరణ ఇచ్చి ఉండవచ్చు అతను రంగూన్ విశ్వవిద్యాలయంలో జీవశాస్త్రంలో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ మరియు వృక్ష శాస్త్రంలో మాస్టర్ ఆఫ్ సైన్స్ డిగ్రీలను పూర్తి చేశాడు తన మాస్టర్స్ కోసం బర్మీస్ చారు ఫైటర్పై అధ్యయనం చేశాడు ఆ తరువాత అతను కేం బ్రిడ్జ విశ్వవిద్యాలయంలో రోలాండ్ మిషన్ మరియు తరువాత ఫ్రాంక్ ఇంగ్లిండు ఆధ్వర్యంలో జీవశాస్త్రంలో తన డైరెక్టరేట్ అధ్యయనాలకు వెళ్ళాడు గోధుమలలో హైబ్రిడ్ ఫిగర్ పై అధ్యయనం చేశాడు అతను 1932లో బర్మాలో వరి పరిశోధన అధికారిగా పనిచేసినాడు మరియు తరువాత బీహార్లోని పూసాకు రెండవ ఆర్థిక వృక్ష శాస్త్రజ్ఞుడిగా వెళ్ళాడు ఆయన 1937లో ఇంపీరియల్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ ఇంపీరియల్ ఎకనామిక్ బొటానిక్స్ అయ్యారు 1936లో భూకంపం కారణంగా ఆ సమస్త ఢిల్లీకి తరలించబడింది ఆయన అక్కడికి వెళ్లి 1950 సెప్టెంబర్ లో ఆ సంస్థకు డైరెక్టర్ అయ్యాడు 1954లో 18 సంవత్సరాల పరిశోధన తర్వాత ఆయన ఎన్ పి 809 గోధుమను అభివృద్ధి చేశాడు ఈ గోధుమ రకం మూడు రకాల తుప్పు తెలుగును ఒక పంట వ్యాధి ఎదుర్కోగలదు ఆయన 1965 లో కొత్తగా పునర్ వ్యవస్థ రీకించబడిన ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ రీసర్చ్ కు మొదటి





డైరెక్టర్ జనరల్ అయ్యాడు మరియు 1972లో పదవీ విరమణ చేసే వరకు అక్కడ పనిచేశాడు పాల్ గోధుమలు తుప్పు తెలుగు నిరోధకపై పని చేశాడు మరియు అనేక రకాల విడుదలను చేయడంలో సహాయపడ్డాడు పాల్ రోజ్ అండ్ బోగిన్ విల్లా సొసైటీస్ ఇండియా ఇండియన్ సొసైటీ ఆఫ్ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బిల్డింగ్లను స్థాపించడంలో వాటి జర్నల్ కు సంపాదకుడిగా పని చేసినాడు నేడు వీరి యొక్క జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు కర్నాటి మనోహర్

# కల్లూరు సుబ్బారావు జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు స్వర్గీయ కల్లూరు సుబ్బారావు స్వాతంత్ర సమరయోధులు తెలుగు కన్నడ పండితుడు వక్త మరియు కవి వీరి యొక్క జననం 1897 , 1973, అనంతపురం జిల్లాకు చెందిన స్వాతంత్ర సమరయోధులు తెలుగు కన్నడ పండితుడు వక్త కవి వృత్తిరీత్యా అధ్యాపకుడైన సుబ్బారావు 1920లో స్వాతంత్ర ఉద్యమంలో చేరాడు వీరి యొక్క జననము, 1897 మే 25, మరియు వీడియోకు మరణము 1973, ఇతర పేర్లు కాంగ్రెస్ పులి ప్రసిద్ధి స్వాతంత్ర సమరయోధుడు తెలుగు కన్నడ పండితుడు వక్త కవి వీరి యొక్క తండ్రి సూరప్ప వీరి యొక్క తల్లి పుట్టమ్మ సుబ్బారావు అనంతపురం జిల్లా హిందూపురానికి సమీపంలోని కల్లూరు గ్రామంలో 1897 మే 25 రోజున సూరప్ప పుట్టమ్మ దంపతులకు జన్మించినాడు మదనపల్లిలోని జాతీయ కళాశాలలో 12వ తరగతి వరకు చదువుకున్నాడు 17 ఏళ్ల వయసులో అనీబిసెంట్ ప్రసంగాన్ని విని ఉత్తేజితుడై జాతీయ ఉద్యమంలో పాల్గొనడం ప్రారంభించాడు 1920లో జరిగిన ఆంధ్ర మహాసభలో పాల్గొని హైయదేవరా కాలేశ్వరం దుగ్గిరాల గోపాల కృష్ణయ్య లతో స్నేహం పెంపొందించుకున్నాడు 1921లో విజయవాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ సమావేశాల్లో స్వచ్ఛంద సేవకుడిగా పని చేసినాడు అనేక పర్యాయాలు జైలుకు వెళ్లి మొత్తం జైలు శిక్షను అనుభవించినాడు ఆంగ్లేయులు కాంగ్రెస్ పులి అని అభివర్ణించారు బాబు రాజేంద్రప్రసాద్ జైలు పట్టబద్ధుడు అని కొనియాడారు సుబ్బారావు లోకమాన్య అనే పత్రికకు సంపాదకత్వం వహించాడు స్వాతంత్రం తరువాత మద్రాసు శాసనసభకు ఎన్నికయ్యాడు 1955లో ఆంధ్ర రాష్ట్ర శాసనసభకు 1965లో ఆంధ్రప్రదేశ్ శాసనసభ కు హిందూపురం శాసనసభ నియోజకవర్గ నుండి శాసనసభ్యుడిగా ఎన్నికైనడు 1955లో శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా కూడా పనిచేశాడు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శిగా కూడా పని చేసినాడు 1967లో భారత ప్రభుత్వం ఈయనను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది సుబ్బారావు 1973 డిసెంబర్ 21న మరణించినాడు నేడు వీరి యొక్క జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్

**కల్లూరు సుబ్బారావు**



కల్లూరు సుబ్బారావు

కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్

# రాస్ బిహారి బోస్ జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు నివాళులర్పిస్తూ కర్నాటి

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు స్వర్గీయ స్వాతంత్ర సమరయోధుడు ఉద్యమ నాయకుడు రాస్ బిహారీ బోస్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్ వీరి యొక్క జననము 1886 మే 25 రోజున జననము మరియు మరణము 1945 జనవరి 21 భారత స్వాతంత్రోద్యమ కారుడు ఇతను భారతదేశంలోని గదర్ ఉద్యమంలో ఒక నాయకుడు ఆ తరువాత భారత జాతీయ సైన్యంలో కూడా సభ్యునిగా ఉన్నాడు స్వాతంత్రంలో అత్యంత ధైర్య సాహసాలతో పాల్గొన్న దేశభక్తులు రాస్ బిహారీ బోస్ కూడా ఒకడు జీవిత కాలంలో ఎంతో ధైర్య సాహసాలతో అతను ఎన్నో ప్రమాదాల నుండి తప్పించుకుని ఆంగ్లేయులను ముప్పు తిప్పలు పెట్టాడు వీరి యొక్క జన్మస్థలం పాలారా దిష్టి గ్రామం హుబ్లీ జిల్లా బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం పశ్చిమబెంగాల్ ఇండియా వీరు మరణము 1945 జనవరి 21 అప్పటికి వారి యొక్క వయసు 58 మరణ స్థలం టోక్యో జపాన్ వీరి యొక్క ఆర్గనైజేషన్ జుగాంతర్ ఇండియన్ ఇండిపెండెన్స్ లీగ్ భారత జాతీయ సైన్యం ఉద్యమం భారత జాతీయ ఉద్యమం గదర్ తిరుగుబాటు భారత జాతీయ సైన్యం అతను 1886 మే 25 పశ్చిమబెంగాల్లోని జిల్లా సుబోల్దాహా గ్రామంలో జన్మించినాడు అతని తండ్రి వినోద్ విహారి బోస్ అప్పటి భారత ప్రభుత్వ ఉద్యోగి అతను చందర్ నాగూర్ కలకత్తాలో ప్రాథమిక విద్యను అభ్యసించాడు అతని స్వంత ప్రకటన ప్రకారం అతను కేవలం 15 ఏళ్ల వయసులోనే తన విప్లవాత్మక అభివృద్ధి ప్రారంభించాడు మిలిటెంట్ జాతీయవాద స్ఫూర్తితో స్ఫూర్తి పొందిన అతను మొదట సైన్యంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించాడు కానీ తరువాత డెహ్రాడూన్ లోని ఫారెస్ట్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లో ఉద్యోగం పొందాడు ఆ తర్వాత అతను ఫ్రాన్స్ జర్మనీలలో మెడికల్ ఇంజనీరింగ్లలో డిగ్రీ పూర్తి చేశాడు అతని విద్యాభ్యాసం ఫ్రెంచ్ వలస ప్రాంతంలో ఆంగ్లేయుల పాలనలో జరగడంతో రెండు సంస్కృతుల పరిచయమయ్యారు చిన్ననాడే అతను చదివిన విప్లవ సాహిత్యం అతని మీద తీవ్ర ప్రభావాన్ని చూపింది జపాన్లో వివిధ విప్లవ వర్గాల వద్ద ఆశ్రయం పొందాడు 1915 నుండి 1918 మధ్యకాలంలో అతను నివాసం గుర్తింపు లను అనేక సార్లు మార్చుకున్నాడు ఆ కాలంలో జపాన్ ప్రభుత్వంతో కలిసి బ్రిటిష్ ప్రభుత్వం అతని కోసం వేట ప్రారంభించినందుకు 17 సార్లు అతను ఇల్లు మారాల్సి వచ్చింది అతను సోమ ఐజో సోమ కోట్స్కో లా కుమార్తెను వివాహమాడాడు 1923లో జపాన్ పౌరసత్వాన్ని పొందాడు తరువాత ప్రవాస జీవితాన్ని విడిచిపెట్టి జపాన్ భాష నేర్చుకొని జర్నలిస్టుగా రచయితగా భారతదేశ వాస్తవాలను ప్రచారం



చేయడంలో కృషి చేశాడు ఎన్నో పుస్తకాలు రచించాడు కొత్త తరహా కూర పరిచయం అతను జపాన్లో భారతీయ తరహా చికెన్ కూరను ప్రవేశపెట్టారు ఆ కూర జపాన్లోని సాధారణ కూర కంటే ఎంతో ఖరీదైంది ఆ కూర జపాన్లో ప్రసిద్ధి పొంది రాజ్ బిహారి పేరు బోస్ ఆఫ్ నకము రాయ గా ప్రసిద్ధి పొందింది కూర ప్రస్తుతం జపాన్ రెస్టారెంట్లలో అతి ప్రసిద్ధి పొందిన వంటకం, నేడు ఈ వీరి యొక్క జయంతి సందర్భంగా మరొకసారి అభినందనలు నివాళులు కర్నాటి మనోహర్ మహేశ్వరం తెలంగాణ పద్మశాలి సంఘం వైస్ చైర్పర్సన్ మరియు మాజీ రంగారెడ్డి జిల్లా విద్యా కమిటీ డైరెక్టర్

## పాలమూరు ప్రాజెక్టులపై సీఎం పర్యటన అంతా డ్రామా.. పదేళ్ల ‘బీఆర్ఎస్’ వంచన, రెండేళ్ల ‘కాంగ్రెస్’ నిర్లక్ష్యంపై

- కప్పాటి పాండురంగా రెడ్డి నిలదీత



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మే 26** ?ఉమ్మడి పాలమూరు జిల్లాను కరువు రహిత జిల్లాగా మారుస్తామంటూ కాలయాపన చేస్తూ, ప్రాజెక్టుల పేరుతో రాజకీయ లబ్ధి పొందుతున్న ఇటు గత బీఆర్ఎస్, అటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల వైఖరిపై రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ పూర్వ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ నెల 30, 31 తేదీల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేపట్టబోయే పాలమూరు ప్రాజెక్టుల సందర్శన కేవలం వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తప్ప, జిల్లాపై ఉన్న ప్రేమతో కాదని స్పష్టమవుతోంది. ?గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు అధికారంలో ఉండి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రీ-డిజైనింగ్ పేరుతో తొక్కిపెట్టింది మహా వంచన చేసింది. కమీషన్ల కోసం ప్రాజెక్టు అంచనాలను పెంచారే తప్ప, క్షేత్రస్థాయిలో పనులను పూర్తి చేయలేదు. ఆర్డీఎస్ (=ఋా) వంటి కీలక ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి ఉమ్మడి జిల్లా రైతాంగాన్ని నిలువునా ముంచారు. ?కమీషన్ల కక్కుర్తి పడి కరవు జిల్లాకు తీవ్ర అన్యాయం చేసారు. పాలమూరు గుండె నిండా నీళ్లు నింపుతామని చెప్పి, పదేళ్ల పాటు ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకొని వలసల జిల్లాగానే మిగిల్చింది గత ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా గానీ, కేంద్రం నుండి పర్యావరణ, అటవీ అనుమతులు గానీ సాధించడంలో పూర్తిగా విఫలమైంది. గోర నిర్లక్ష్యం చేసింది. ప్రాజెక్టులకు బడ్జెట్లో సరైన నిధులు కేటాయించలేదు. భూసేకరణ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. నిర్వాసితులకు ఇవ్వాల్సిన పరిహారం ఊసే లేదు. ప్రాజెక్టుల సమగ్ర నివేదికల (ఋా=) రూపకల్పనలో, సాంకేతిక లోపాలను సవరించడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహించింది. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, శ్రీహరి గార్లు ఇప్పటివరకు కేవలం కాగితాల మీద, ఏసీ రూముల్లో సమీక్షలు నిర్వహించారే తప్ప, క్షేత్రస్థాయిలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ?అధికారంలోకి వస్తే శరవేగంగా పనులు పూర్తి చేస్తామని నిరుద్యోగులను, రైతులను నమ్మించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలను ముందు పంపి హడావుడి చేయడం హాస్యాస్పదం. ఇప్పటికైనా ఈ రాజకీయ డ్రామాలను పక్కనబెట్టి... తక్షణమే పాలమూరు ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి, భూసేకరణ పూర్తి చేయాలి, మరియు పెండింగ్ అనుమతులను సాధించాలి. లేనిపక్షంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు, రైతాంగం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయం అని పాండురంగా రెడ్డి హెచ్చరించారు.

## సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజక వర్గాల కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గాల సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్.




**మహాన్ న్యూస్ మే 26 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** ఈరోజు సిరిసిల్ల వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల ముఖ్య నాయకుల సనాహక సమావేశాన్ని డి సి సి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సంగీత శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిరిసిల్ల వేములవాడ అసెంబ్లీ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన అంశాలకు సంబంధించి స్థానిక నాయకులకు పలు సలహాలు సూచనలు తెలియజేయడంతో పాటు గ్రామ కమిటీలు మండల కమిటీలు బలోపేతం చేయాలని అదే విధంగా కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో చేపట్టబోయే సర్(ంఱతీ) కార్యక్రమాలపై అవగాహన సదస్సు సైతం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న (ంఱతీ) కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ఓట్లను తొలగింపు జరగకుండా చూడాలని నకిలీ ఓట్లను తొలగించే విధంగా బూతు స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పని చేయాలని అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు అందరూ ఓటు హక్కును నమోదు చేసుకునే విధంగా కృషి చేయాలని కార్యకర్తల ఉద్దేశించి తెలియజేశారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలను ప్రజాక్షేత్రంలోకి బలంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కోఆర్డినేటర్లు బొమ్మ శ్రీరామ్ కాజా మొయినుద్దీన్ ప్రజా ప్రతినిధులు నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551